ప్రజాశక్తి

శుక్రవారం 2 జనవరి 2026

ఘర్షణ జరిగిన ప్రాంతంలో పోలీసుల పహారా

న్యూతనోత్సాహం..!

నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్

◆ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

◆ అధికారులు, ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద సందడి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. కోటి ఆశలతో సరి'కొత్త' ఆకాంక్షలతో ప్రజలు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు. బుధవారం అర్ధరాత్రి 2025కు టాటా చెప్పి 2026కు స్వాగతం పలికారు. గురువారం ఉదయం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి తోటి మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, రాజకీయ పార్టీ నాయకుల నివాసాలు సందర్శకులతో కిటకిటలాడాయి. తమ అభిమాన నాయకునికి శుభాకాంక్షలు చెప్పేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. అధికారులు కూడా వారి ఉన్నత శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం అధికారులు, ప్రజలు, సందర్శకులతో కిక్కిరిసింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం అర్ధరాత్రే యువత రోడ్లపైకి వచ్చి వేడుకలను చేసుకుంది. కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గురువారం ఉదయం మిత్రులు, బంధువులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకుల ఇళ్ల వద్ద ఆయా పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులుదీరారు.

మంత్రి కేశవ్‌కు పండ్లు అందజేసి శుభాకాంక్షలు చెబుతున్న విప్ కాలవ శ్రీనివాసులు

కలెక్టర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న డిఆర్ఓ

సందడే.. సందడి..!

2026 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల వద్ద సందడి నెలకొంది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ పి.జగదీష్, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులకు అభిమానులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, అట్టలు తదితర విద్యాసామగ్రి తీసుకురావాలని పిలుపునివ్వడంతో అత్యధిక శాతం వాటిని తీసుకుని వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, ప్రజా, కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డిఆర్ఓ ఏ.మలోల, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ పుస్తకాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్‌కు జిల్లాలోని పోలీసు అధికారులు, ఉద్యోగులు, రాజకీయ పార్టీల నేతలు, ప్రజలు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, టిడిపి జిల్లా కార్యాలయం, అహుడా ఛైర్మన్ టిసి.వరుణ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఇళ్ల వద్ద సంబరాలు మిన్నంటాయి. భారీ కేక్‌లు కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఆయా రాజకీయ పార్టీల నేతలు తమ అభిమాన నేతలకు భారీ గజ మాలలు, పూల మాలలు వేసి అభిమానాన్ని చాటారు.

యల్లనూరులో ఘర్షణ

◆ దాడులు చేసుకున్న టిడిపి, వైసిపి
◆ పలువురికి గాయాలు

ఘర్షణలో గాయపడిన యువకులు

ప్రజాశక్తి-యల్లనూరు

యల్లనూరు మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మొదలైన వివాదం పెద్ద ఘర్షణకు దారితీసింది. వైసిపి, టిడిపి నాయకులు ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలతో పర్సస్పరం దాడులు చేసుకున్నారు. దాడుల్లో రెండు వర్గాలకు చెందిన పలువురు గాయపడ్డారు. ఈ ఘటనతో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు యల్లనూరులోమ ఉద్రిక్త పరిస్తితులు నెలకొన్నాయి. పోలీసులు కలుగుజేసుకుని పరిస్థితి అదుపులోకి తెచ్చారు. రెండు పార్టీల ముఖ్య నాయకులు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 31వ తేదీ బుధవారం అర్ధరాత్రి 12గంటలకు యల్లనూరు మండల కేంద్రంలో వైసీపీ, టిడిపి నాయకులు సంబరాలు చేసుకునేందుకు సిద్ధం అయ్యారు. రెండు పార్టీల నాయకులు రోడ్డుకు అడ్డంగా కేక్ కట్ చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే ఒకే ప్రాంతంలో రెండు పార్టీల నాయకులు కేక్ కట్ చేయాలనుకోవడంతో సమస్య మొదలైంది. ముందుగా ఒకరిపై ఒకరు దూషణలు చేసుకున్నారు. ఇలా మొదలైన వివాదం రెండు గ్రూపుల మధ్య దాడులు చేసుకునే వరకు వెళ్లింది. పోలీసులు కలుగుజేసుకుని పరిస్థితి అదుపులోకి తెచ్చారు.

మళ్లీరాజుకున్న వివాదం

బుధవారం రాత్రి సర్దుమణిగిన వివాదం గురువారం ఉదయం మళ్లీ రాజుకుంది. వైసీపీ పార్టీకి చెందిన సంతోష్‌కుమార్ అనే వ్యక్తిని టిడిపికి చెందిన వారు ఎత్తుకెళ్లారంటూ వైసిసి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై జెడ్పీటీసీ బోగాతి ప్రతాప్ రెడ్డి మండల కేంద్రంలోని వైఎస్.విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు. అప్పటికే అక్కడ టిడిపి మద్దతుదారులు ఉండడంతో మళ్లీ ఘర్షణ మొదలైంది. ఇరు పార్టీల వారు కర్రలు, రాళ్లతో పరస్పరం దాడులు చేసుకున్నారు. దాడుల్లో వైసిపికి చెందిన మారుతి, రాము, సంతోష్‌తో పాటు మరో ఐదుగురు, టిడిపి చెందిన హనుమయ్య, రాము, సుబ్బరాయుడు, పెద్ద ఓబులేసుతో పాటు మరో నలుగురు గాయపడ్డారు. గాయపడిన వారిలో టిడిపి మద్దతుదారులు అనంతపురం సర్వజన ఆసుపత్రి, వైసిపి మద్దతుదారులు పులివెందుల ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. ఇరు పార్టీల నేతల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టిడిపి జిల్లా అధ్యక్షుడి పరామర్శ

యల్లనూరులో జరిగిన ఘటనలో గాయపడి అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి మద్దతుదారులను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు పరామర్శించారు. దాడి, ఘర్షణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వైసిపి నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడుతూ కావాలనే దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదదన్నారు. గాయపడిన వారిని మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఓ.ఆనంద్

పెన్షనర్ల సంఘం డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2026 డైరీ, హ్యాండ్ బుక్‌ను కలెక్టర్ ఓ.ఆనంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పెన్షనర్లకు ఉపయోగకరంగా ఉండేలా పొందు పరిచి డైరీ రూపొందించడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్, గౌరవసలహాదారులు గోవిందరాజులు, సంయుక్త కార్యదర్శులు క్రిష్టప్ప, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాల సంక్షేమ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతనసంవత్సరం క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఆ శాఖ డిడి కుష్బుకొఠారి, వసతిగృహాల సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షులు ఎస్.రామునాయక్, ఎస్‌డబ్ల్యూవోలు, హెచ్‌డబ్ల్యూవోలు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

డీటీలుగా నియామక ఉత్తర్వులు అందజేత

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జల్లాలో రెవెన్యూ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌లుగా పని చేస్తున్న 16 మందికి డిప్యూటీ తహశీల్దార్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కలెక్టర్ ఓ.ఆనంద్ నియామక ఉత్తర్వులు అందజేశారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా రెవెన్యూభవన్‌లో 16 మంది సీనియర్ అసిస్టెంట్‌లకు డిప్యూటీ తహశీల్దార్‌లుగా ఉద్యోగోన్నతి ఉత్తర్వులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కె.మహబూబ్‌బాషా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టరేట్, యు.రమాదేవి ల్యాండ్రీ ఫామ్ అనంతపురం కలెక్టరేట్, కె.సుశీల ఏల్‌ఏ, హెచ్‌ఎన్ఎస్ఎస్-2 అనంతపురం, జి.రమాదేవి ధర్మవరం తహశీల్దార్ కార్యాలయం, ఎస్.గణేష్‌బాబు డిటిఆర్ఎస్ కుందుర్పి, పిసి.కుళ్లాయప్ప డిటిఆర్ఎస్ కళ్యాణదుర్గం, కెఆర్.చంద్రశేఖర్ డిటిఆర్ఎస్ శ్రీసత్యసాయి జిల్లా, బి.షేక్షావలి డిటిఆర్ఎస్ శెట్టూరు, జె.కేశవరెడ్డి డిటిఆర్ఎస్ వజ్రకరూర్, జి.బేబి సురేఖ డిటిఆఎస్ పామిడి, పి.లక్ష్మీకాంత్‌నాయక్ డిటిఆఎస్ బొమ్మనహాల్, యు.ఆదినారాయణ డిటిఆఎస్ గుత్తి, ఎస్.రఘు గుమ్మగట్ట, కె.నాగమణి డిటిఆర్ఎస్ ఆత్మకూర్, జి.చాంద్‌బాషా డిటిఆఎస్ అనంతపురం అర్బన్, ఎఎస్.ముక్తియార్ అహ్మద్ ఆర్ఎస్‌డిటి ఆత్మకూరులకు పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు అందించారు.

నేడు, రేపు 'సఖి సురక్ష'

ప్రజాశక్తి-రాయదుర్గం

ఈ నెల 2, 3 తేదీల్లో నిర్వహిస్తున్న 'సఖి సురక్ష' కార్యక్రమంలో పొదుపు సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి కోరారు. ఆయన మాట్లాడుతూ మహిళల శారీరక, మానసిక ఆరోగ్యం, పోషకాహారం, ఆర్థిక సురక్షిత సాధించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా శుక్ర, శనివారాల్లో పట్టణంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 35ఏళ్ల పైబడిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

పేద కుటుంబానికి బద్దె నాయక్ చేయూత

ప్రజాశక్తి-శెట్టూరు

మండలంలోని కనుకూరు గ్రామానికి చెందిన పూజారి నాగేష్(36) 6 నెలలుగా కాలేయ వ్యాధితో పోరాడుతూ ఆదివారం మృతిచెందాడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న నాగేష్ మృతితో ఆయన భార్య, నలుగురు కుమార్తెలు వీధిన పడ్డారు. పెద్ద కుమార్తె అనిత ప్రస్తుతం ఫస్ట్ ఇంటర్ చదువుతోంది. తండ్రి మరణంతో ఆ పిల్లల చదువు, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయం తెలియడంతో ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బద్దెనాయక్ వారి చదువుల కోసం రూ. 50 వేలు అందజేశారు. నగదును గురువారం మాకొడికి పాఠశాల హెచ్ఎం ఫిరోజ్‌ఖాన్, శ్రీనివాసులు చేత బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి కావేరి వెంకటేశులు, ఉపాధ్యాయులు రమేష్, గురుస్వామి, ట్రస్ట్ సభ్యులు అబ్దుల్ వహాబ్, తిప్పేస్వామి, రాము, సాయినాథ్, మహేష్, ఓబులేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

మారెక్క (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండల పరిధిలోని గొంచిరెడ్డిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మాజీ జడ్పిటిసి గంగప్ప మాతృమూర్తి, మాజీ ఎంపిపి మంజుల అమ్మమ్మ మారెక్క(100) వయోభారంతో గురువారం మృతిచెందారు. మారెక్క వంద సంవత్సరాల నిండు జీవితం గడిపిందని, గ్రామస్తులతో ఎంతో ఆప్యాయంగా ఉండేవారని స్థానికులు గుర్తు చేసుకున్నారు. ఈ విషయం తెలియగానే గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్దసంఖ్యలో గంగప్ప నివాసానికి చేరుకుని మారెక్క మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. శతాధిక వృద్ధురాలు మారెక్క మృతి పట్ల మండలంలోని పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

నేటి నుంచి రహదారి భద్రతా మాసోత్సవాలు

పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్టీవో అధికారులు

◆ ఈ నెల 31 వరకు కొనసాగింపు
◆ రోడ్డు భద్రతను సామాజిక బాధ్యతగా తీసుకోండి
◆ కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ పి.జగదీష్

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 1 నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రత మసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ గురువారం కలెక్టరేట్ రెవెన్యూ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవాణా శాఖ ఆధ్వర్యంలో 2026, జనవరి 1 నుంచి 31 వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను చేపట్టామన్నారు. ఇంజినీరింగ్ శాఖలు కూడా బ్లాక్ స్పాట్‌లను పరిశీలించి లోపాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు లేకుండా సవరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై రవాణా శాఖ, విద్యా శాఖలు సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాకరం అన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెంట్ తప్పకుండా ధరించి నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, ఉప రవాణా కమిషనర్ వీర్రాజు, ఆర్‌టిఓ సురేష్ నాయుడు, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, సునీత, మనోహర్, లహరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ నిర్లక్ష్య డ్రైవింగ్, చెడు అలవాట్లే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అన్నారు. ఇంజినీరింగ్ శాఖతో కలిసి బ్లాక్ స్పాట్లను గుర్తించి లోపాలు సరిదిద్దాలి అన్నారు. రవాణా, తదితర ప్రభుత్వ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, పాఠశాలలు, కళాశాలల్లో రహదారి భద్రతపై ప్రత్యేక ప్రచారం చేయాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం నేరం అన్నారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపరాదన్నారు. హైవేలపై ఆటోలు తదితర వాహనాల్లో అధిక ప్రయాణికుల రవాణా ప్రమాదకరం అన్నారు. వాహనదారులు ప్రభుత్వ సూచించిన రహదారి నియమాలను పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.

ప్రజల బాగు కోసమే దీక్ష..



తాడిపత్రిలో దీక్ష చేస్తున్న జెసి.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి

'నా నిరసన ప్రజల బాగు కోసమే.. ప్రజలందరూ నా కోపాన్ని చూస్తున్నారు తప్ప.. నాలో దాగి ఉన్న నా వాళ్లు ఎక్కడ నష్టపోతారో అన్న భయం కనిపించడం లేదు' మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాడిపత్రిలోని గాంధీ విగ్రహం వద్ద ఒక్కరోజు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ముఖ్యంగా అభివృద్ధి కోసం మీ ఇంటి ముందు శుభ్రంగా ఉంచుకోవాలని, అండర్ గ్రౌండ్

అభివృద్ధి కోసమే నా కోపం..
మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

డ్రెయినేజీల్లో ప్లాస్టిక్, స్పూన్లు, గ్లాసులు, శానిటరీ నాప్‌కిన్స్, చిన్నపిల్లల డైపర్స్, సోప్, షాంపు పాకెట్లు వేయవద్దన్నారు. అంతేగాకుండా గిన్నెలు కడిగిన, స్నానం చేసిన, దుస్తులు ఉతుక్కున్న నీళ్లు, మరుగుదొడ్ల నీటిని బయటకు వద్దలవద్దన్నారు. అంతేగాకుండా మీ చేతనైతే ఒక చెట్టు నాటాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం చెత్తను ఊడ్చేందుకు ఎవరూ రావడం లేదు... భవిష్యత్తులో కూడా రారు... భవిష్యత్తులో పిల్లలకు చాలా కష్టాలు వస్తాయన్నారు. రోడ్లపై వాహనాలను నిలపకుండా ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇవన్నీ పైసా ఖర్చు కాకుండా చేసే పనులు అన్నారు. భావితరాల కోసం ఖచ్చితంగా పాటించాల్సిందే అని స్పష్టం చేశారు. ప్రజలందరూ నా వారైనందున అందరిపై కోప్పడాల్సి వస్తోంది తప్ప.. వేరే ఉద్దేశం లేదన్నారు. అందరికీ సాయం చేయాలి.. అందరూ బాగుండాలనే కోరుకుంటానన్నారు. ఎవరికీ చెడు జరగాలని కోరుకోనన్నారు. అయినా చాలాసార్లు మీరు నన్ను తప్పుగా అర్థం చేసుకుంటారన్నారు. నా కోపం వెనుక నా వాళ్లను కోల్పోతానమో.. నా వాళ్లు నష్టపోతారేమో అన్న భయం దాగి ఉంటుందన్నారు. దురదృష్టవశాత్తు చాలామంది తన మనసులోని నిజాన్ని చూడలేరన్నారు. మీరు నాతో ఏకీభవించిన వారు అవును అని సెల్..91774 33002కు మేసేజ్ చేసి చేయాలని పిలుపునిచ్చారు.

జాతీయ ర్యాంకింగ్‌లో అగ్రభాగాన నిలుపుదాం

మాట్లాడుతున్న వైస్ ఛాన్సలర్ హెచ్.సుదర్శనరావు

జెఎన్‌టియు విసి హెచ్.సుదర్శనరావు

ప్రజాశక్తి-అనంతపురం

జాతీయ ర్యాంకింగ్‌లో అనంతపురం జెఎన్‌టియును అగ్రభాగాన నిలిపేందుకు సమిష్టిగా కృషి చేద్దామని వైస్‌ఛాన్సలర్ హెచ్ఎస్ సుదర్శనరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జెఎన్‌టియులోని ఆర్యభట్టా ఆడిటోరియంలో ఒఎస్‌డి వీసీ ఎన్.దేవన్న అధ్యక్షతన జెఎన్‌టియు రూపొందించిన నూతన క్యాలెండర్, డెస్క్‌టాప్ ప్లానర్స్‌తోపాటు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025లో బోధన సిబ్బందికి సిఎఎస్ ద్వారా ఎక్కువగా ఉద్యోగోన్నతులు ఇచ్చిన యూనివర్సిటీగా జెఎన్‌టియు నిలిచిందన్నారు. 2026లో మంచి మెరుగైన ర్యాంకింగ్‌కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ఐఆర్ఎఫ్ మంచి ర్యాంకింగ్స్ వచ్చే విధంగా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. నాక్ నుంచి మంచి గ్రేడ్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, అకాడమీక్ ఎస్‌వి.సత్యనారాయణ, యూనివర్సిటీ డైరెక్టర్లు, ఒటిపిఆర్ఐ డైరెక్టర్ జివి.సుబ్బారెడ్డి, డిపిఐ కోఆర్డినేటర్ ఎస్.అరుణమస్తాని, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రైతు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నుంచి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తామని తహశీల్దార్ మునివేలు తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు పాత పట్టాదారు పాసు పుస్తకాలు వెనక్కి ఇచ్చి కొత్తవి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే నూతన పుస్తకాల్లో ఏమైనా పొరపాట్లు ఉంటే, అప్పుడే అధికారుల దృష్టికి తీసుకొస్తే గ్రామసభల్లో వాటిని పరిష్కరిస్తారని తెలిపారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ మంచి జరగాలన్నారు. ఆయనతో పాటు సర్వేయర్ రవితేజ, బాలకృష్ణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

రహదారి భద్రత అందరి బాధ్యత

ఎంవిఐ ఎన్‌వి.రాజబాబు

అవగాహన కల్పిస్తున్న ఎంవిఐ ఎన్‌వి.రాజబాబు

ప్రజాశక్తి-గుంతకల్లు

రహదారి భద్రత మనందరి బాధ్యత అని ఎంవిఐ రాజబాబు అన్నారు. స్థానిక ఆర్టీవో కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీవో కార్యాలయం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జనవరి 1 నుంచి 31వతేదీ వరకూ రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన కలిగి ఉండాలన్నారు. జాతీయ రహదారిపై ఆటోల్లో ప్రయాణించడం, రాత్రి వేళ రోడ్ల మీద సైకిల్ పై ప్రయాణం ప్రమాదకరమన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే 108కు ఫోన్ చేసి సేవలను ఉపయోగించుకోవాలన్నారు. లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాన్ని నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

వడ్డెర్ల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-గుత్తి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మండలంలోని వడ్డెర సామాజిక వర్గం అభివృద్ధికి కృషి చేస్తామని ఒసిసిఐ రాష్ట్ర అధ్యక్షురాలు డి.లక్ష్మీదేవమ్మ, వర్కింగ్ సంయుక్త కార్యదర్శి బత్తల మారుతీప్రసాద్, సూర్యవంశ వడియా రాజుల సంఘం మండల అధ్యక్షులు పీట్ల చిరంజీవి అన్నారు. గురువారం పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న ఓ కేఫ్‌లో సూర్యవంశ వడియా రాజుల సంఘం నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర్ల సమస్యలను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వడ్డెర సామాజిక వర్గంలోని పేదలందరికీ ఇంటి పట్టాలు ఇచ్చి పక్కాగృహాలు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించారని వివరించారు. ముందుగా పట్టణంలోని ప్రత్యేక ఉపకారాగారం ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి జైలు సూపరింటెండెంట్ వడ్డే మహేశ్వరుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యవంశ ఒడియా రాజుల సంఘం గౌరవాధ్యక్షులు హనుమంతు, పట్టణ అధ్యక్షులు తిరుపతయ్య, కార్యదర్శి ఎం.చంద్ర, ఉపాధ్యక్షులు వెంకటరాముడు, రామాంజనేయులు, నాయకులు మనోహర్, నాగరాజు, సాయి, సుభాష్, మునేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-బెలుగుప్ప :

మండల పరిధిలోని గుండపల్లి గ్రామంలో ఉన్న కళ్యాణ మండపంలో రైతులకు శుక్రవారం పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ అనిల్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.

గుత్తిలో రెచ్చిపోయిన అల్లరిమూకలు

ఆటో అద్దాలు ధ్వంసం, ఫ్లెక్సీలు చించివేత

ప్రజాశక్తి-గుత్తి

ఆకతాయిలు చించివేసిన ఫ్లెక్సీ

గుత్తి ఆర్ఎస్‌లో అల్లరి మూకలు రెచ్చిపోయారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి పలువురు అల్లరి మూకలు ఆటో అద్దాలు ధ్వంసం చేసి.. ఫ్లెక్సీలు చించివేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు గుత్తి ఆర్ఎస్‌కు చెందిన ఇస్మాయిల్ అనే యువకుడు ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. ఈక్రమంలో గుత్తి ఆర్ఎస్‌లోని మెయిన్ బజార్ బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ఇస్మాయిల్ బుధవారం రాత్రి ఆటో నిలిపి ఇంటికి వెళ్లాడు. అయితే అర్ధరాత్రి అల్లరి మూకలు రెచ్చిపోయి ఆటో అద్దాలు ధ్వంసం చేశారు. అదేవిధంగా పాత గుత్తి టౌన్ బ్యాంకు సమీపంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొందరు యువకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలను చించి.. కర్రలను తొలగించారు. నూతన సంవత్సర సంబరాల్లో భాగంగా కొందరు యువకులు బుధవారం రాత్రి మొత్తం కలియదిరుగుతూ వేకువ జామున మూడు గంటల వరకు హంగామా చేశారని స్థానికులు వాపోయారు. గురువారం ఉదయం ఆటో డ్రైవర్ ఇస్మాయిల్ వెళ్లి చూడగా అద్దాలు ధ్వంసం అయినది గుర్తించాడు. ఆటో అద్దాలు పగులగొట్టడంతో సుమారు రూ.6వేల నష్టం వాటిల్లిందని బాధిత ఆటో డ్రైవర్ వాపోయాడు. ఆటో అద్దాలు ధ్వంసం చేసి ఫ్లెక్సీలు చించిన అల్లరి మూకలను అరెస్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని బాధితులు సిఐ ఎం.రామారావుకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

ఫిర్యాదు చేస్తున్న వైసిపి నాయకులు

వైసిపి జెండా దిమ్మె ధ్వంసం

మండలంలోని బసినేపల్లి గ్రామంలో రఘునాథరెడ్డి కాంప్లెక్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన వైసిపి జెండా దిమ్మెను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. జెండాను ఎగురవేసే స్తంభాన్ని ఎత్తుకెళ్లి గ్రామ శివారులో పడేశారు. గురువారం ఉదయం గమనించిన వైసిపి నాయకులు అక్కడికి చేరుకొని ఆందోళన చేశారు. బుధవారం రాత్రి గ్రామంలో కొందరు ఆకతాయిలు మద్యం మత్తులో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు వైసిపి నాయకులు ఆరోపించారు అనంతరం సిఐ రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఫిర్యాదు చేసిన వారిలో వైసిపి సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివరంగనాయకులు, సంజీవ, మండల మైనార్టీ అధ్యక్షులు మస్తాన్‌వలి, నాయకులు సుధాకర్ రెడ్డి, హనుమంతు, షాషావలి, రంగనాయకులు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీరాములు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అహుడా అభివృద్ధికి పునరంకితమవుదాం..

ఛైర్మన్ టిసి.వరుణ్

ప్రజాశక్తి-అనంతపురం

టిసి వరుణ్ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

నూతన సంవత్సరంలో అహుడా అభివృద్ధికి పునరంకితం అవుదామని అహుడా ఛైర్మన్ టిసి వరుణ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని టిసి వరుణ్ స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, ప్రజా సంఘాల నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టిసి వరుణ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టి అహుడాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుతామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వజ్రకరూరు

యుటిఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి

ఉరవకొండ మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో మంత్రి పయ్యావుల కేశవ్ నివాసం వద్దకు యుటిఎఫ్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి, జిల్లా కార్యదర్శి సంజీవకుమార్, శేఖర్, జిల్లా ఆడిట్ సభ్యులు బండయ్య, ప్రసన్నకుమార్, రఘు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, ఉమాపతి, శ్రీనివాసగుప్తా, శివ, రాజశేఖర్, ఇస్లాంబాషా, ఎర్రిస్వామి, చంద్రమోహన్, దాదావలి, రామచంద్ర, శ్రీనివాసులు, మల్లికార్జున, పోతప్ప, ఈర్షద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికమంత్రికి శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్‌కు శుభాకాంక్షలు వెలువెత్తాయి. ఈమేరకు గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉరవకొండలోని మంత్రి కార్యాలయం, కౌకుంట్లలోని మంత్రి స్వగృహానికి ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, నాయకులు, ప్రజలు చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కేక్ కోసి పంచిపెట్టారు.

'నెట్టికంటి' సేవలో మంత్రి పయ్యావుల దంపతులు

ప్రజాశక్తి-వజ్రకరూరు

మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలిసిన నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సమేతంగా గురువారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ మేడేపల్లి విజయరాజు, అనువంశిక ధర్మకర్త కె.సుగుణమ్మ, వేద పండితులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. తర్వాతర స్వామివారి శేషవస్త్రాం, చిత్రపటం, తీర్థప్రసాదాలను మంత్రి దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రమాదేవి, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థికి సాయం

ప్రజాశక్తి-అనంతపురం

నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి విష్ణువర్ధన్‌కు ఆర్థికసాయం అందించారు. నగర శివారు ప్రాంతానికి చెందిన విష్ణువర్ధన్ ఎంఎస్‌సి చదువుతున్నాడు. ఈనేపథ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలమురళి విద్యార్థికి రూ.5వేల నగదుతోపాటు నూతన దుస్తులు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు పుస్తకాలను అందజేశారు. ఈ సాయానికి ట్రస్టు సభ్యులు శ్రీనివాస్ తన అమ్మ రత్నాదేవి పుట్టినరోజు సందర్భంగా ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అపుస్మా క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డిఇఒ

అనంతపురం ప్రయివేట్ అనెడెడ్ స్కూల్ అసోసియేషన్ (అపుస్మా) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం అనంతపురంలోని కార్యాలయంలో డిఇఒ ప్రసాద్‌బాబు, ఉప విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి, ప్రెసిడెంట్ నాయుడు, జిల్లా అధ్యక్షులు కె.సుబ్బారెడ్డి, జిల్లా సెక్రటరీ రవిశంకర్ ప్రసాద్, నాగరాజు, సూర్యనారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అన్వర్, సుగుణాకర్, రామచంద్రారెడ్డి, రఘునాథ్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, రామ్మూర్తి, అంజినీరెడ్డి, లోకనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ముళ్లపొదలు తొలగింపు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

అనంతపురం సమీపంలోని చెరువు కట్టపై ఉన్న ముళ్లకంపలను గురువారం జెసిబితో తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పెద్ద శ్రీనివాసులు, సర్పంచు పార్వతి మాట్లాడుతూ మండలంలోని పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మండల కేంద్రం సమీపంలోని ముసలమ్మ కట్ట నుంచి కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న గోశాల వరకూ జెసితో శుభ్రం చేయించినట్లు తెలిపారు. నగర ప్రజలు వ్యర్థాలను చెరువు కట్టపై వేస్తున్నారన్నారు. ఇకనుంచి వ్యర్థాలను చెరువు కట్టపై వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మాజీ ఎమ్మెల్యేకు పలువురి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కూడేరు

నూతన సంవత్సర సందర్భంగా అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి స్వగృహంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఐదు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-గుత్తి

అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న దృశ్యం

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలల పురస్కారం అవార్డు గ్రహీత ఆంధ్రప్రదేశ్ ఆణిముత్యం ఉప్పర హోసూరు శివానీని గురువారం గుత్తిలో ఉప్పర (సగర) సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని విరుపాక్షిరెడ్డి కన్వర్షన్ హాలులో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అవార్డు గ్రహీత హోసూరు శివాని ప్రస్తుతం 14 పతకాలు సాధించిందన్నారు. 12 బంగారు, ఒక రజతం,ఒక కాంస్యం పతకాలు సాధించారని గుర్తు చేశారు. వచ్చే ఒలంపిక్స్ గేమ్స్ లో భారతదేశం తరపున విజయం సాధిస్తారని ఆకాంక్షించారు. అనంతరం ఆమెను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తి, జక్కలచెరువు, ముప్పాలగుత్తి, బందార్లపల్లి గ్రామాలకు చెందిన ఉప్పర (సగర) సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎడిపిఎస్ఎ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం

ఎడిపిఎస్ఎ రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను గురువారం నగరంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిఇఒ ప్రసాద్‌బాబు, ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు మునీర్ ఖాన్, శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు ఆదినారాయణ, జగదీష్, లక్ష్మీనారాయణ ఆవిష్కంచారు. ఈ కార్యక్రమంలో ఎడిపిఎస్ఎ జిల్లా గౌరవాధ్యక్షులు గంగాధర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, సిఆర్ఒ రవిచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, సలహాదారులు రామాంజినేయులు, మద్దయ్య, తాడిపత్రి డివిజన్ నాయకులు బాబయ్య, నాగేంద్రరెడ్డి, రమేష్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బారాయుడు, పామిడి ఎండి రవి, తదితరులు పాల్గొన్నారు.

అతిథులను సన్మానిస్తున్న ఎడిపిఎస్ఎ నాయకులు

ప్రజాశక్తి క్యాలెండర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం

నిత్యం సమాజంలో ఉన్న ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే ఏకైక పత్రిక 'ప్రజాశక్తి' దినపత్రిక అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజాశక్తి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను అనంత నివాసంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతిసాహిత్య, నగర అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రకాష్‌రెడ్డి, ప్రజాశక్తి సిబ్బంది సుధాకర్, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం కార్పొరేషన్ : ప్రజాశక్తి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం నగరపాలక సంస్థ ఆవరణలో కమిషనర్ బాలస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎంతో విలువలతో కూడిన పత్రిక ప్రజాశక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, అనంతపురం రూరల్ మండల కన్వీనర్ రామాంజనేయులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ఎర్రిస్వామి, కార్యదర్శి, సిఐటియు ముర్తుజా, ప్రజాశక్తి సిబ్బంది, విలేకరులు, తిరుమలేశు , ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్టీఆర్ సీనా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కమిషనర్ బాలస్వామి, తదితరులు

నార్పల : ప్రజాశక్తి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వైసిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంపి నాగేశ్వరరావు గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వాస్తవాలను నిర్భయంగా, నిస్వార్థంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ గత 40 సంవత్సరాల నుంచి ప్రజల పక్షంగా నిలుస్తున్న ఏకైక పత్రిక ప్రజాశక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మండల కన్వీనర్ ఖాదర్‌వలి, ఉపసర్పంచు శ్రీరాములు, నాయకులు మన్నీల శివయ్య, దాడితోట బాషా, అమీర్‌బాషా, చికెన్ గోపాల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభుదాస్, రాముడు, మోదీన్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యమ్ ఆధార్'పై అవగాహన

పుట్లూరు : ఉద్యమ్ ఆధార్‌పై మండలంలోని పలు వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళలకు అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు ఎపిఎం వెంకటరామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఈనెల 3వతేదీన ఉచిత అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలో ఎలాంటి వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళలైనా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి -కమ్- మోటార్ యాక్సిడెంట్ క్లైమ్ ట్రిబునల్ కోర్టు కర్నూలు అట్ ఆదోని
M.V.O.P.No. 25 / 2025
Between:
బి. కుర్మయ్య .... పిటీషనరు
V/s
1. శ్రీమతి సుంకర స్వర్ణ
3. సుంకర వెంకటేష్ ... రెస్పాండెంట్స్
To
రెస్పాండెంట్స్ నెం.1 మరియు 3 లకు నోటీసులు
1. శ్రీమతి సుంకర స్వర్ణ W/o సుంకర వెంకటేష్ (Respondent No.1) AP-39-UU-4557 ఆటో యజమాని, R/o ఇంటి నెం. 18-775-106FA, తిలక్ నగర్, గుంతకల్, అనంతపురం జిల్లా.
3. సుంకర వెంకటేష్ S/o లేట్ సుంకర వెంకటరాములు (Respondent No.3) R/o ఇంటి నెం. 18-775-106FA, తిలక్ నగర్, గుంతకల్, అనంతపురం జిల్లా.

పై తెలిపిన పిటీషనరు వారు రెస్పాండెంట్స్ నెం.1 మరియు 3 అయిన మీపైన పై కోర్టులో నష్టపరిహారం (Compensation) కొరకు పై దావా దాఖలు చేసియున్నారు. పై కోర్టు నుండి రెస్పాండెంట్స్ నెం.1 మరియు 3 అయిన మీకు చాలా సార్లు సమన్లు/ నోటీసులు పంపిననూ తీసుకోనందున కోర్టు వారి ఆదేశాల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా పై దావాకు సంబంధించి వాయిదా తేదీ: 29-01-2026 ఉదయం 10.30 గంటలకు రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టుకు హాజరు కావలెనని, మీ తరపున ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల మీరు ఖుద్దుగా గాని, మీ వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై మీ అభ్యంతరాలను తెలుపవచ్చును. రెస్పాండెంట్స్ అయిన మీరు హాజరు కాని యెడల పై కోర్టు వారు పై కేసులో పిటీషనరు పరముగా మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఆర్డరు మేరకు//
వాయిదా తేదీ : 29-01-2026
శ్రీ కె. అబ్దుల్ రహీమ్ అన్సారి,
వాది తరపు వకీలు,
ఆదోని-518301.
సెల్ : 9848860389

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-రాయదుర్గం

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా గురువారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, టిడిపి కార్యకర్తలు, నాయకులు, అధికారులు ఎమ్మెల్యేకు పూలమాలలు, బోకేలకు బదులుగా నోటు పుస్తకాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాలవ మాట్లాడుతూ అందరి ప్రేమాభిమానాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మరింత బాధ్యతతో పని చేస్తామని తెలిపారు.

బొమ్మనహాల్ : బొమ్మనహాల్‌తో పాటు మండల వ్యాప్తంగా ప్రజలు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంతా, ఉల్లాసంగా జరుపుకొన్నారు. బంధు మిత్రులు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలుపు కొన్నారు. కేక్‌లు కట్ చేశారు. వేకువజాము నుంచే ఆలయాల వద్ద భక్తులు క్యూ కట్టారు.

గుత్తి : మండల వ్యాప్తంగా గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి జి.విశాలాక్షి, వైసిపి నాయకుడు జి.గోవర్ధన్‌రెడ్డి కేకును కోసి పంచిపెట్టారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ డి.వన్నూరుబి, వైసిపి నాయకులు డి.హుస్సేన్ పీరా నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపిపి, వైసీపీ నాయకులు కోనా మురళీధర్‌రెడ్డి నివాసంలో కేక్ కోసం పంచిపెట్టారు. ఎపి రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ జి.వెంకటశివుడు యాదవ్ ఇంటి వద్ద వేడుకలు జరిగాయి. టిడిపి నాయకులు ఎస్.కిట్టు యాదవ్, జిబి.పవన్ కుమార్ యాదవ్, కరిడికొండ సుధాకర్ నాయుడుతో పాటు పలువురు నాయకులు ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు షేక్ బర్దివలికి టిడిపి నాయకులు సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్, నాయకులు ఎ.నరసింహులు, ఎ.గోవర్ధన్, కోనా లక్ష్మణరావు, సూరి యాదవ్, కొత్తపేట సూరి, తిరుపాల్ నాయక్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరులో కేక్ కోస్తున్న పోలీసులు, ప్రజలు

పెద్దవడుగూరు : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ఐఎస్ఐసి చర్చిలో పాస్టర్ జాన్ డేవిడ్, దిమ్మగుడిలో జయప్రకాష్‌నాయుడు నూతన సంవత్సర సందేశాలను ప్రజలకు వివరించారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. అలాగే చెన్నకేశవస్వామి, వీరభద్రస్వామి, సుంకులమ్మ పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఇకపోతే పెద్దవడుగూరులో కొత్తసంవత్సరానికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి యువకులతోపాటు ఎస్ఐ ఆంజనేయులు, పోలీసు సిబ్బందితో కలిసి కేక్ కోసం సంబరాలు చేసుకున్నారు.

గుత్తిలో కేక్ కోస్తున్న టిడిపి నాయకులు

కాలవ శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

శింగనమల : మండల పరిధిలోని పెరవలి గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతీనాయుడు ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మారుతీనాయుడు మాట్లాడుతూ గ్రామ ప్రజల తరపున ఎలాంటి సమస్య ఎదురైనా ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తనకు ఈ బాధ్యత ఇచ్చిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రాజు, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అనంతపురంలోని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి స్వగృహంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి పంచిపెట్టారు.

బుక్కరాయసముద్రం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సునీత ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సాల్మన్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు బండి ఆదినారాయణ, మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ శైలజ, ఎంపిటిసిలు ఎర్రినాగమ్మ, ఎర్రమ్మ, సిరిజ, సర్పంచులు నాగార్జున, మల్లికార్జున, సుధాకర్‌రెడ్డి, వసంత, నారాయణస్వామి, నాయకులు పొడరాళ్ల రవీంద్ర, ఈశ్వరయ్య, పెద్దప్ప, ఓబుళపతి, శివారెడ్డి, బుల్లె నారాయణస్వామి, నీలంపల్లి రమేష్, ఉజినప్ప, గోవిందరెడ్డి, నాగలింగ, నారాయణస్వామి, రమేష్ నాయుడు, గంగాధర, సురేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

ముంటిమడుగు కేశవరెడ్డికి బొకే అందజేస్తున్న టిడిపి నాయకులు

పూల నాగరాజుకు బొకే అందజేస్తున్న బుక్కరాయసముద్రం ఎంపిపి